


...రుబయట మంచం పైన పడుకుండి ఆలోచి
స్తున్న సీతారామయ్య మస్తిష్కంలో
...క ఆలోచన్లు సుడులు తిరిగిపోతున్నయ్.
ఆకస్మికంగా సీతారామయ్య సతీమణి
తరత్నాన్ని వాలుగు దీవిస్తూ ఎత్తుకొని
... సీతారామయ్య పడున్న మంచం పైన
...వేస్తూ "కాస్త యిల్లు చక్క బెట్టుకుని
... వరకైనా పిల్లల్ని సముదాయించక
తే ఎట్లా యిదయ్యేదండీ?" అనిగొణిగింది.
పధ్నాలుగేళ్ళ దీర్ఘ తపస్సు భంగమైపో
న మునీశ్వరుడిలా భార్యవైపోసారిచూసి,
...ర్చి, "ఊఁ కానియ్యి! పెద్దాడు
...డు?" అన్నాడు.

'ఇంకెక్కడికి వంటింట్లో కూర్చుని ఇడ్లీ
వాలని మారాం చేస్తున్నాడు. కాస్సేపు
కాబలపం తీసుకుని వాలుగక్షరాలు నేర్పు
కుందామని లేదుకదా! ఎప్పుడూ తిండిరంధి!"

సీతారామయ్య మాట్లాడక వూరుకు
న్నాడు... యివన్నీ తను ఆలోచించవలసిన
గొప్ప విషయాలు కానట్లు.

## "శివం"

"వాడికి లేకపోయినా—కొంచెం ముగ
వాళ్ళకయినా వాడ్ని దోవలో పెషదామని
వుండొద్దూ! ఆ పక్కింటి అరవాయన
చూడండి—యింట్లో వున్న కాస్సేపూ
కుర్రాడికి ఎట్లా నూరిపోస్తారో."

"చూదాం గాని, త్వరగా వంటింటి పని
కానియ్యి."

"ఇదిగో, యిప్పుడే వచ్చేస్తా" అంటూ
లోపలికి వెళ్ళి పెద్ద కుర్రాడ్ని కూడా సీతా
రామయ్యదగ్గరకి తోలింది, ఆయన సతీమణి.

చిన్నాడు—తొమ్మిది నెల్ల కుర్రాడు
సీతారామయ్య పొట్టమీద పడుకుని, బనీను
పట్టుల్లాగ్తూ, గుర్తు వచ్చినప్పుడల్లా తండ్రి
చెవులు సాగదీస్తూ ఆడుకుంటున్నాడు. పెద్ద
కుర్రాడు—మూడేళ్ళవాడు లోపల్నించి
'వూ! వూ!' అంటూ ఏడుస్తూ వచ్చి మంచం
పైన పడ్డాడు.

సీతారామయ్య పెద్దాడిని లాలిస్తూ అడి
గేడు "ఒరే బాబూ! కాస్సేపు 'అ ఆ'లు
రాసుకోకూడదురా?"

"అ ఆ లు నాకు వచ్చేసేయి నాన్నా!"

"ఇ ఈ లో?"

"కారు కొంటానని కొనిపెట్టలేదుగా...
అందుకు రాలేదు."

"అది కాదు బాబూ! 'అ ఆ'లు,
'ఇ ఈ'లు, 'ఉ ఊ'లు యింకా బోలెడు
అక్షరాలు నేర్చుకుంటే అప్పుడు కారు
కొనుక్కోవాలి... తెలుసా?"

"పెద్దవాడ్ని అవగానే అన్నీ వచ్చే
స్తాయి, నాన్నా."

సీతారామయ్య స్తబ్దులా వుండిపోయేడు.
వీడికి యీ మాటలన్నీ ఎవరు నేర్పుతు
న్నారో?

ప్రక్కింటి అరవాయన అయిదేళ్ళ కుర్రా
డికి అస్సాం, మైసూర్‌లు ఎక్కడున్నా
యో, అక్కడ ఏం దొరుకుతున్నాయో
చెబుతున్నాడు. 'తన కుర్రాడికి యింకా
మూడేళ్ళేగా - అప్పుడే చదువేమిటి?' అని
సమాధానం చెప్పుకున్నాడు సీతారామయ్య.

సీతారామయ్య సతీమణి వంటింటి పని
ముగించుకుని వచ్చి, పొట్టమీదే నిద్రపో
తున్న చంటికుర్రాణ్ణి తీసుకుంటూ,

"పెద్దబాబు యిదివరకే నయమండీ!
చెప్పినమాట వినేవాడు. ఇప్పుడు వాడి
కెంతతోస్తే అంత." అన్నది.

సీతారామయ్య 'అహ!' అని వూరు
కున్నాడు.

"మన పెధనాయికి మూడు నెల్లనుంచి
'అ ఆ' లు తప్ప మరోటి రావడంలేదు.
చెప్పినమాట అసలు వింటేనా? పొద్దున్న
మీరు ఆఫీసుకి వెళ్ళినదగ్గర్నుంచి యింట్లో
ఒకటే గోల. రోడ్డుమీద వెళ్ళేవన్నీ కొను
క్కొని తింటానంటాడు. కొనుక్కో
నియ్యకపోతే శోకన్నాలు. మీ డ్రాయరు
మీద పుస్తకాలన్నీ తీసి చించిపారేస్తాడు.
బీరువాలోని బట్టలన్నీ కావాలంటాడు.
వాడుచేసే ఆగం అంతా యింతా కాదు.
మీకేం మీరు హాయిగా ఆఫీసుకి వెళ్తారు...
అన్నిటికీ నే నొక్కర్తెనీ..."

"ఏం చేద్దామంటావు?" సీతారామయ్య
అడిగేడు. "ఇంట్లో కూర్చుని అల్లరి చేసే
దానికంటె, మనసందు చివర బళ్ళోకి పంపి
స్తే, కొంత అల్లరి తగ్గుతుంది... నాలుగు
అక్షరాలూ వస్తాయి."

సీతారామయ్య గుండె గుభేలు మంది.

మూడేళ్ళుకూడా నిండని పసి కుర్రాడికి అప్పుడే బడా?

సీతారామయ్య మాట్లాడకపోవడం గమనించి, సీతారామయ్య సతీమణి అందుకుంది—

"బడి యిక్కడే నండి - మన సందు చివర! వూళ్ళో వాళ్ళందరి పిల్లలు వెళ్ళడంలే. శుభ్రంగా పొద్దున్నే చద్ది అన్నం తిని వెళ్ళిపోతే పదింటికి వచ్చేస్తాడు. వాడెంతసేపూ యింట్లో కూర్చోడంతో ముందు గారాబం ఎక్కువయిపోతూంది. బళ్ళోకి వెడితే నలుగురితో మెసలడం అలవాటయి. బెరుకు తగ్గుతుంది."

అవును. పెద్దాడికి గారాబం మరీ ఎక్కువయిపోతూంది మధ్య. మొక్కై వంగనిది, మానై వంగుతుందా? అనుకున్నాడు సీతారామయ్య.

"చిన్న వెధవకదా అని వూరుకుంటే మరీ రెచ్చిపోతున్నాడు. చిన్నాణ్ణి ఒక్క క్షణం బతకనివ్వడంలేదు. వాడు ఆడుకునేవన్నీ వీడే లాక్కోడమే కాకుండా, వాణ్ణి పడేసి పొట్టతొక్కుతున్నాడు."

సీతారామయ్య 'షాక్' తిన్నట్లయి— 'ఏమిటీ—పెద్దవాడే?' అన్నాడు.

'ఆ! మీ పెద్దబాబే! కావలిస్తే వాడినే అడగండి!"

సీతారామయ్య కోపంతో "ఏరా! తమ్ముడి పొట్టమీద తొక్కుతున్నావా?" అని ప్రశ్నించాడు.

"లేదు నాన్నా! తమ్ముడూ, నేనూ ఆడుకొంటున్నాం." అన్నాడు పెద్దబాబు అమాయకంగా!

"ఎప్పుడో చిన్నాడ్ని చంపేస్తాడు కూడాను. అంతంతపనులు చేస్తున్నాడు, వెధవ! లేకపోతే వాళ్ళ మామ్మ దగ్గరకి పంపించెయ్యండి" అన్నది సీతారామయ్య సతీమణి మళ్ళీ.

"రేపు బళ్ళోకి వెడతావురా - బాబూ!"

"ఓ..." అన్నాడు పెద్దబాబు.

"సరే - రేపు పొద్దున్నే - గోపాలాన్నిచ్చి పంపిద్దాం వుండు." అని సీతారామయ్య ఓ నిట్టూర్పు విడిచి, ప్రొద్దున్న చదవని వార్తా పత్రిక చదవసాగేడు.

* * *

సీతారామయ్య నిద్రలేచేసరికి, పెద్దబాబు శుభ్రంగా స్నానం చేసేసి, చద్దన్నం తినేసి, బట్టలు వేసుకుంటున్నాడు.

సీతారామయ్య దిగులుగా కుర్రాడివైపు చూస్తూ - ఇవ్వేళనుంచీ వీడికి, బాధ్యతలు, అవస్థలూ ప్రారంభం కాబోతున్న' అనుకున్నాడు.

తండ్రినిచూసి కుర్రాడు ఉత్సాహంగా, "నాన్నా బడికి వెళ్తున్నా - మరి అణా యియ్యవూ?"

"ఓ! అట్లాగేయిస్తా. తిన్నగా బళ్ళోంచి యింటికి వచ్చెయ్యి తెలుసా? అల్లరి కుర్రాళ్ళ అటుయిటూ రమ్మంటే వెళ్ళకూడదు... ఏం?"

"ఆ... నేను బడికి వెళ్ళి అన్నీ నేర్చుకుంటా...తొందరగా పెద్దవాణ్ణయిపోతా?"

సీతారామయ్య దిగులుగా నవ్వుకున్నాడు

"నిన్ను బడికి ఎవరు తీసుకెళ్తున్నార్రా?" అడిగేడు.

"బాబయ్య!"

"ఇదిగో అణా! పలకా బలపం తీసుకో."

"ఓ! ఈ పలక బాగుండలే...రేపు మంచి పలకా, సంచీ తీసుకురా నాన్నా."

"అట్లాగేలే బాబూ! ఇవ్వేళకి దీంతో రాసుకో. రేపు కొత్తది కొందాం."

ఇంతలో సీతారామయ్య తమ్ముడు గోపాలావు బట్టలు మార్చుకొనివచ్చి, "ఇక వెళ్దామా బాబూ!" అన్నాడు.

"తొందరగా నడు బాబయ్యా! ఆలీస్యం అయిపోతుంది." అన్నాడు పెద్దబాబు వుత్సాహంగా.

"అమ్మతోటి, నాన్నతోటి చెప్పేవా మరి?"

"నాన్నా! నేను బళ్ళోకి వెళ్తున్నా." అన్నాడు తలవంచుకుని సిగ్గుపడుతూ పెద్దబాబు.

సీతారామయ్యకి ఆడకూతుర్ని అత్తారింటికి పంపించేస్తున్నంత దుఃఖం వక్కసారి పెల్లుబికిరాబోయింది. కాని వెంటనే తాను సంబాళించుకుని,

"మేష్టారు చెప్పినట్లు వినేం?"అన్నా

"నన్ను కొట్టద్దని బాబయ్య చె నన్నాడు నాన్నా!" అన్నాడు పెదబ


"సరే. రా. పోదాం" అని గోపా కుర్రాడిని చెయ్యిపుచ్చుకుని బయటకు పించుకుని వెళ్ళేడు. సీతారామయ్య స "అల్లరిచెయ్యకేం బాబూ!" అంటూ గుమ్మంవరకు కుర్రాడిని సాగనంపి, వచ్చి వంటింటిలోకి వెళ్ళిపోయింది. చిన్నాడు 'న్నా'—'న్నా' అంటూ వెళ్ళినదిక్కే చూస్తూ కేక వేస్తున్నాడు

సతారామయ్య దిగులుగా కుర్చీలో గిలబడ్డాడు. ఇల్లంతా బోసిపోయి పిస్తోంది. "ఈ సందులో నేగా బడి. భయంలేదులే. ఒకంటపోయేక తను చూసివస్తే సరి' అని సరిపుచ్చుకున సీతారామయ్య.

వార్తాపత్రిక తీసి చూడబోతే, లన్నీ అలుక్కుపోయినట్లు కన్పించసా "బళ్ళో కుర్రాళ్ళెవరైనా పలకరిస్తే స్తాడేమో-పసివెధవ!" అనుకున్నాడు.

"కుర్రాళ్ళతో దెబ్బలాటలు అవీ ఏదైనా గాయాలుఅవ్వీఅయితే ప్రమ అనే ఆలోచన మెరిసేసరికి పత్రిక పడేసి, సీతారామయ్య లేచి గదిలో

## బహుమతి (రూ. 12/-) పొందిన కార్టూన్.




"చీకటిపడుతోంది వెళ్ళి ఓ మిణుగురుపురుగు తీసుకురండి."

చిత్రం. జె. సత్యనారాయణ, బిలాస్‌పూర్.

# ★ వెర్రి మనుషులు ★

టు నసియాడసాగేడు.

"మన కుర్రాడు వొట్టి పిరికివెధవ. ఎవళ్ళ లికిపోడు." అనే ఆలోచనతో మనస్సును పెట్టుకుని కూర్చోబోతుండగా, "కొందరు పరకి చిరాకెక్కువ. పిల్లల్ని చితక త్రేస్తారు." అని అన్పించగానే, తన కి తనకే కోపంవచ్చింది.

'మూడేళ్ళుకూడా నిండని పసికందుని ళ్ళకి పంపించాల్సిన తొందర ఏమిటి? ముగా ఆడుకునే వయస్సులో వాడిని ట్లా బాధించడం ఏమిటట?" అనుకొన్నాడు.

సీతారామయ్య సతీమణి వంటింట్లోనుంచి లోకి ఓసారిచూసి, "ఇల్లంతా చిన్న బోయినట్లుంది కదండీ!" అంది.

"సీతారామయ్య సతీమణిపై వచ్చే కోపాన్ని అణచిపెట్టుకునే ప్రయత్నంలో ఏమీ మాట్లాడలేకపోయేడు.

'ఒక్కక్షణం దొడ్లో పంపుదగ్గర కడితే వెతుక్కుంటాడు యిల్లంతా! బళ్ళో ఏముంటాడో ఏమో!" సీతారామయ్య సతీమణి అన్నది మళ్ళా.

"ఇంట్లో వుండి వెధవ అల్లరిచేసే కంటె-బళ్ళోకివెళ్తే నాలుగక్షరాలైనా వస్తాయే మోలే!" అన్నాడు సీతారామయ్య-భార్య చెప్పిన ఆర్గ్యుమెంట్ అప్పజెబుతూ.

"అది సర్లెండి. పొట్ట సమానం ఏదో చిరుతిండి తినే పసివెధవ-ఏం తినకండా పదింటి వరకూ ఎట్లా వుంటాడండీ?" అన్నది.

సీతారామయ్యకి వెంటనే బళ్ళోకి వెళ్ళి కుర్రాడిని యింటికి తీసుకొచ్చేద్దామనిపించింది. ఆ చెప్పే అక్షరాలు ఆడుతూ పాడుతూ నెమ్మదిగా తనే చెప్పవచ్చు.

"ఏమండీ! వాడు ఎందుకైనా బళ్ళో ఏడుస్తున్నాడో ఏమో ఓసారి చూసి రాకూడదండీ!" అంది సీతారామయ్య సతీమణి పాలిపోయిన ముఖంతో.

"వాడు, బళ్ళో ఏడుస్తాడంటావా?" అన్నాడు అమాయకంగా సీతారామయ్య.

"అదేంటండి! వాడికి పుట్టెడు బెరుకు కదా...ఎవరైనా 'వూ' అంటే చాలు ఏడుస్తాడు. ఓసారి చూసి వద్దురూ, మీకు పుణ్యముంటుంది. మూడేళ్ళుకూడా వాటని పసికందుని అట్లా వదిలేసి ఎట్లా వూరుకుంటామండి?" అంది ఆవిడ—రాబోయే దుఃఖాన్ని ఆపుకుంటూ.

వీధితలుపునా చటాలున తోసుకుని యింతలో గోపాల్రావు, ఆ వెనకే పెద్దబాబు లోపలికి వచ్చేసేరు. సీతారామయ్య హృదయంమీదనుంచి పెద్దబరువు దిగినట్లయ్యింది.

'ఏరా, వచ్చేసేవే?' అడిగేడు ఆశ్చర్యంతో.

"బడి ముందుకు వెళ్ళేవరకు బాబు బాగానే వున్నాడు. బళ్ళో అడుగు పెడుతూండేసరికి ఆ 'కొంతం' మేష్టారు బెత్తం పుచ్చుకుని ఎవరో కుర్రాడ్ని కొట్టడం కనిపించింది. అది చూసి బాబు వెనకడుగులు వెయ్యసాగేడు. వాడితో బాటునూ నెబయటికి వచ్చి,

'ఏరా, బళ్ళోకి వెళ్ళవా?' అంటే.

'వుహు' వెళ్ళను. నేను యింట్లోనే చదువుకుంటా' నన్నాడు. బిక్కమొహం వేసేడు. ఆ కొంతం మేష్టారి బారిన పిడిని వదడానికి నాకు మనస్కరించలేదు. తీసుకొచ్చేసేను" అని,

"అయినా యిప్పుడేమంత తొందరవచ్చిందన్నయ్యా! ఇంకో సంవత్సరంపోతే వాడంతట వాడే బడికివెళ్ళి తిరిగివచ్చే వయస్సు వస్తుంది. పసివెధవకి యిప్పట్నుంచీ చదువేమిటట?" అన్నాడు గోపాల్రావు.

సీతారామయ్య సతీమణి, పెద్దబాబుని రెండుచేతుల్లోకి తీసుకుని ఎత్తుకుని ముద్దుల వర్షం కురిపిస్తూ 'మాబాబే! మా బంగారు బాబే! నిన్ను బడికి పంపించేసేనా... నేను యిదయిపోనూ! నీకు బడీవద్దు' ఏమీవద్దు. ఇంట్లోనే రాసుకో" అని మళ్ళీ ముద్దులు కురిపించసాగింది.

సీతారామయ్య తన్మయత్వంతో యీ దృశ్యాన్ని కొన్నేపు మాని ఆనందించి, తెలివి రాగానే, ముఖం అదోలాపెట్టి, "వెర్రి మనుషులు" అని గొణుక్కుంటూ ముందుగదిలోకివెళ్ళి, నిశ్చింతగా వార్తాపత్రిక చదవసాగేడు. ★

